# అన్నపూర్ణదేవిగా అమ్మ దర్శనం

చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మూడో రోజు శనివారం శ్రీ పార్వతీదేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు.



4 లో...

18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
ఆదివారం 6 అక్టోబరు 2024 పేజీలు 8







# యువత ఉపాధి కల్పనకు కృషి చేస్తా

**అట్టహాసంగా సత్య ప్రమాణ స్వీకారం**

**ఏపి మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు**

**సత్యకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు**

**భారీగా తరలివచ్చిన సత్య అభిమానులు**

**సత్యను ఆత్మీయ ఆలింగనం చేసుకున్న అన్నయ్య దామచర్ల జనార్ధన్**

**భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదువులు అధిరోహించాలని ఆకాంక్ష**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్‌గా దామచర్ల సత్యనారాయణ (సత్య) ప్రమాణ స్వీకారం శనివారం అట్టహాసంగా జరిగింది. మంగళగిరిలోని మారిటైం బోర్డు కార్పొరేషన్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. సత్యను ఆత్మీయంగా ఒంగోలు ఎమ్మెల్యే దామ చర్ల జనార్ధన్ ఆలింగనం చేసుకున్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నతస్ధాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, అనగాని సత్యప్రసాద్, బిసీ జనార్ధన్‌రెడ్డి,



కొల్లు రవీంద్ర, వంగపూడి అనిత, కొండపల్లి శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మల్లా శ్రీనివాస్, బీదా రవిచంద్ర, వర్ల రామయ్య, పెందుర్తి వెంకటేష్, రఘురామకృష్ణరాజు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు, జిల్లా ఎమ్మెల్యేలు బీఎన్ విజయకుమార్, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఏలూరి సాంబశివరావు, జాలకంటి బ్రహ్మారెడ్డి, ఎంఎం కొండయ్య, భాష్యం ప్రవీణ్, చింతమనేని ప్రభాకర్, ఉత్తరాంధ్ర ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, వైపాలెం ఇన్‌చార్జ ఎరిక్షన్‌బాబులతో

మిగతా 4లో



8 లో...

## ఏపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నూకసాని బాలాజీ బాధ్యతలు

శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతలు



4 లో...

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం: కలెక్టర్




# పేస్‌లో నవోదయ విద్యార్థులకు ఆవిష్కరణ, వ్యవస్థాపకతపై అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐ.ఐ.సి విభాగం ఆధ్వర్యంలో జరిగిన 'బూట్ క్యాంప్ ఎన్వైన్సింగ్ స్కూల్ ఇన్నోవేషన్ అవగాహన కార్యక్రమంలో పీ.ఎం జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు, వ్యాపార ప్రారంభం సంబంధించిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు విద్యార్థులకు ఆవిష్కరణ మరియు వ్యవస్థాపకత గురించి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి సందేహాలు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ ఎం.శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆలోచనలు సృజనాత్మకతను ప్రోత్సహించడం మరియు వాటిని విజయవంతమైన వ్యాపార అవకాశాలుగా మార్చు చేయడం చేయాలన్నారు.

అలాగే పేస్ కళాశాల కళాశాలలో జరిగే ప్రతి ఐ.ఐ.సి ఈవెంట్లో ఈ జవహర్ నవోదయ విద్యార్థులు హాజరవుతున్నారని మరియు వాటిని మెంటరింగ్ చేస్తున్నామని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.కే మూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యాపార ప్రణాళికలను తయారు చేయడం ప్రాజెక్టులను నిర్వహించడం మార్కెటింగ్ మరియు నిధులు సమీకరణ కొంత అంశాలపై అవగాహన పెంపొందించుకోవాల న్నారు. జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ గీతా లక్ష్మీ, నవోదయ విద్యార్థులు పేస్ కళాశాలలో ఆవిష్కరణ, వ్యాపార స్థాపికత అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం సందర్భంగా హర్షాన్ని వ్యక్తపరిచారు.



## వివాహ వేడుకకు హాజరైన మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రవిద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని బూదవాడ గ్రామంలో కప్పల ఆశీర్వాదం, రూతమ్మ దంపతుల కుమారుని వివాహానికి హాజరయ్యారు. నూతన వధూవరులు చి။:-నవీన్,చి॥లసౌ:-అంజలిలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం నాయకులు కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, నాయకులు గుదిబండ్ల ఆది రెడ్డి, కుక్క పల్లి ఏడుకొండలు, తదితరులు ఉన్నారు.



## కంది రవిశంకర్‌కు కాపు సంఘం ఘన సత్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని రామ్‌నగర్ కాపు సంఘం కార్యాలయంలో కాపు సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్‌కీ ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, 16వ డివిజన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు అల్లూరి శ్రీహరి, కర్రీ శ్రీకాంత్, 20వ డివిజన్ అధ్యక్షురాలు శీలం నాగేంద్ర కుమారి, 19వ డివిజన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, నాయకులు కాసాని వాసు, తిరుమలశెట్టి వెంకట్రావు,ఆంజనేయులు వల్లంశెట్టి, పాలెం సురేష్, శ్రీహరి, సురే ఏడుకొండలు, నారాయణ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మానవత్వవాదులు



కంభం మేజర్‌న్యూస్: రోజువారి కూలి పని చేసుకునే నిరుపేద కుటుంబము అయిన గురప్ప (రిక్షా కార్మికుడు )పెద్ద కుమారుడు గత నెల క్రితం ప్రమాద వశాత్తు రెండు కాళ్లు విరగి కదలలేని పరిస్థితి.రెక్క ఆడితే గాని డొక్క అడని పరిస్థితి.వీరి కుటుంబ పరిస్థితి దృష్టిలో ఉంచుకొని కంభం అర్బన్ కాలనీకి చెందిన జెడి బాబు (టీడీపీ నాయకుడు )మరియు ట్రాన్స్ జెండర్ జి రాణి నాయక్,కావ్య కలిసి గుర్రప్ప ఇంటికి వెళ్లి పరామర్శించి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## మండల అభివృద్ధికి కృషి చేయాలి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సంక్షేమ కార్యదర్శిలు, మహిళా పోలీసులతో ఎంపీడీవో వి.జ్యోతి, ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఇంటి పన్నుల వసూల బాధ్యతపై కార్యదర్శులకు అప్పగించారు. పింఛన్ల పంపిణీ, ప్రభుత్వం వారు చేపట్టే కార్యక్రమం అయినా సరే మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ సమన్వయంతో ప్రణాళిక ప్రకారం పనిచేసి మండలంను జిల్లాలో అగ్రభాగా నిలపాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం చూపిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ముందుగా ఈ ప్రణాళికను ఇంటి పన్నులు వసూలు చేయడంతో ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో వి.జ్యోతి, ఆఫీస్ సూపర్నెంట్ ప్రసాద్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సంక్షేమ కార్యదర్శులు, మహిళా పోలీసులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల మృతికి మంత్రి గొట్టిపాటి సంతాపం

పంగులూరు, మేజర్ న్యూస్: ఆటలాడుకుంటూ ప్రమాదవశాత్తు నేల బావిలో పడి మరణించిన చిన్నారులు కందుల మణి శ్రీ బ్రహ్మారెడ్డి, కందుల సిద్దు రెడ్డి ల మృతికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. మండలంలోని బూదవాడ గ్రామంలో శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు నేలబావిలో పడి మణి శ్రీ బ్రహ్మారెడ్డి, సిద్దు రెడ్డి లు మరణించిన విషయం పాఠకులకు తెలిసిందే. చిన్నారుల మృతదేహాలకు శనివారం అద్దంకిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి ,మృతదేహాలను కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పజెప్పారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం రాత్రి బూదవాడ గ్రామానికి చేరుకున్నారు. నేరుగా చిన్నారుల తాతయ్య అంజిరెడ్డి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. రెండేళ్ల క్రితమే చిన్నారుల తండ్రి భాస్కర్ రెడ్డి మరణించాడు. ఇప్పుడు ఆయన కుమారులు ఇద్దరు ఒకేసారి మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులకు మంత్రి ధైర్యం చెప్పి పరామర్శించారు. ఆయన వెంట గ్రామ తెలుగుదేశం నాయకులు కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, నాయకులు గుదిబండ్ల ఆది రెడ్డి, కుక్క పల్లి ఏడుకొండలు, తదితరులు ఉన్నారు.

## అన్నపూర్ణాదేవిగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణతో వాసవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శాశ్వత ఉబయదాత కీర్తిశేషులు గునుపూడి చెంచయ్య కుమారుడు మధుసూదన్ రావు ధర్మపత్ని వెంకట పద్మావతి గార్ల కూతురు అల్లుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ధర్మపత్ని మాధవిల ఇంటి వద్ద నుంచి మేళతాళాలతో ఆలయకమిటీ అధ్యక్షులు జిసి సుబ్బారావు ఆధ్వర్యంలో దేవాలయానికి ఆహ్వానించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ కమిటీ సభ్యులు వాసవి క్లబ్ మహిళలు మరియు ఆర్యవైశ్యులు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో నేడు సువర్ణ అష్ట దళ పద్మ పాదార్చన



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఆదివారం ఉదయం 9 గంటలకు సువర్ణ అష్ట దళ పద్మ పాదార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మ కర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మ కర్త సి వి రామకృష్ణారావు తెలిపారు. పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు

## శ్రీనిధి రికవరీ శాతం పెంచాలి: పిడి




కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలోని ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులకు ఇచ్చిన శ్రీనిధి రికవరీ శాతం పెంచాలని డిఆర్డిఏ పిడి వసుంధర దేవి అన్నారు. శనివారం మండల వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి వెలుగు ఏపీఎం విజయ్ కుమారి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా పిడి వసుంధర దేవి మాట్లాడుతూ గ్రూపు సభ్యులకు ఇచ్చిన శ్రీనిధి రికవరీ నూరు శాతం పూర్తి చేయాలన్నారు. మొబైల్ బుక్ కీపింగ్, ఎస్హెచ్జి గ్రూపుల లో గ్రేడింగ్ మీటింగ్లు పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఏసీ విజయమ్మ, ఏపిఎం విజయ కుమారి, సీసీలు సుధాకర్ రామారావు, ఝాన్సీ గ్రూప్ సభ్యులు మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో 'మనం - మన గ్రంథాలయం'

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని జిల్లా గ్రంథాలయంలో నెలలో మొదటి శనివారం 'మనం - మన గ్రంథాలయం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి గ్రంథాలయ సిబ్బంది సహకారముతో గ్రంథాలయంలోని పత్రిక విభాగం, పుస్తక విభాగం, రెఫరెన్స్ విభాగం,కంప్యూటర్ విభాగంలోని, కంప్యూటర్స్ పుస్తకాలు, ర్యాకులు, పుస్తకాలను నీటుగా అమర్చటం మరియు గ్రంథాలయం పరిసరాలను శుభ్ర పరుచుకున్నారు. ఈ సందర్భంగా ఉప గ్రంథ పాలకురాలు మాట్లాడుతూ నెలలో మొదటి శనివారం గ్రంథాలయంలోని విభాగాలను, పుస్తకాలను, పరిసరాలను సిబ్బంది, పాఠకులు అందరూ కలిసి శుభ్రం చేసుకోవటం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ,డి.సందీప్, పి.ఇమ్మాను యేలు, యం. శివకుమారి, పాఠకులు పాల్గొన్నారు.

## నూకసానికి మిరియం అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా విజయవాడలో మర్యాదపూర్వకంగా 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ రాజకీయ పార్టీలలో వివిధ హోదాలలో పదవులు పొంది నేడు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయటం చాలా సంతోషకరమని శ్రీనివాసులు అన్నారు. బాలాజీకి చైర్మన్ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి జిల్లా ప్రజా ప్రతినిధులకు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. బిసి కులాల జనాభా దామాషా ప్రకారం పార్టీలో మొదట నుండి ఉన్నటువంటి వ్యక్తులు కూడా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.








## యువత ఉపాధి కల్పనకు కృషి చేస్తా

**మొదటి పేజీ తరువాయి** పాటు ప్రముఖులు, పార్టీ ముఖ్య నేతలు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో పార్టీ నాయకులు, అభిమానులు తరలిరావడంతో దామచర్ల సత్య ప్రమాణ స్వీకారోత్సవం కోలాహలంగా జరిగింది. ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరై శుభాకంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ సత్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు నాపై నమ్మకం ఉంచి ఛైర్మన్‌గా అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పోర్టులు, హార్బర్ల అభివృద్ధికి నిరంతరం కృషి చేసి మరిన్ని పెట్టుబడులు రూపకల్పన చేసి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తానని తెలియజేశారు. నేను ఈ స్థాయికి ఎదుగుటకు కొండపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి మరువలేనిది వారి అభివృద్ధికి, కొండపి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.








# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: గర్భస్థ పిండ లింగ నిర్ధారణను వెల్లడించడం నిషేధమని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధరణను, వెల్లడి, లింగ ఎంపిక నిషేధంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. కమిటీ చైర్మన్ కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడిని అరికట్టేలా అధికారులు డికాయ్ ఆపరేషన్ నిర్వహించాలని ఆదేశించారు. డికాయ్ ఆపరేషన్‌లో పోలీసులను చేర్చాలని, స్కానింగ్ ఫలితాలు వెల్లడించే వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అల్ట్రా స్కానింగ్ సెంటర్ యజమానులకు చట్టంపై అవగాహనతో పాటు శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలోని ప్రైవేట్ వైద్యులను సమావేశపరిచి చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఆర్ఎంపిలకు శిక్షణ, ఉల్లంఘనపై హెచ్చరికలు జారీ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాస్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు అవసరమన్నారు. 24 గంటలు పనిచేయాలని, సమాచారం ఇచ్చిన వెంటనే చర్యలకు ఉపక్రమించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. అబార్షన్‌కు డాక్టర్లు విధిగా అనుమతులు పొందాల్సిందేనని చెప్పారు. లింగనిర్ధరణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని ప్రజలకు తెలపాలన్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను కమిటీలో సభ్యులుగా చేర్చాలని సూచించారు. గర్భిణీలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. అబార్షన్ చేయించుకోడానికి బాపట్ల నుంచి ఇతర జిల్లాలకు వెళ్లే వారిపై నిఘా ఉంచాలన్నారు. పొరుగు జిల్లాల కలెక్టర్‌ల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలన్నారు. అబార్షన్‌కు సంబంధించిన ఔషధాల వినియోగంలో విధిగా డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ ఉండాలన్నారు. ఔషధాల దుకాణాలపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల నియంత్రణ ఉండాలని, గైనకాలజిస్ట్ ప్రిస్క్రిప్షన్ ఉన్న వారికే ఔషధాలు విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అల్ట్రా స్కానింగ్ సెంటర్ పునరుద్ధరణపై పక్కాగా పరిశీలన ఉండాలన్నారు. చట్టంపై అవగాహన కల్పిస్తూ రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర పబ్లిక్ ప్రదేశాలలో ప్రచార పత్రాలు, గోడపత్రాలు ఉంచాలన్నారు. అలాగే థియేటర్లు, టీవీ ఛానల్స్ లలో ప్రచారం చేయాలన్నారు. లింగ నిర్ధరణ పరీక్షలలో గర్భస్థ పిండ లింగ నిర్ధరణను వెల్లడిస్తే సదరు వ్యక్తులను కఠినంగా శిక్షించాలని జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జి.వాణి చెప్పారు. డికాయ్ ఆపరేషన్ జరగాలన్నారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విధులు నిర్వహిస్తే బాధ్యత తీరిపోతుందనే భావన విడిచిపెట్టి నిజాయితీ, మానవతా దృక్పథంతో అధికారులు పని చేయాలన్నారు. లింగ నిర్ధరణ వెల్లడించడం, అబార్షన్ చేయడంపై గర్భిణుల తల్లిదండ్రులు, బంధువులు నాయకులతో రాజీ పడుతున్నారని వివరించారు. రాజీ పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్కానింగ్ సెంటర్ల పునరుద్ధరణ సమయంలో నిశితంగా పునః పరిశీలన చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా అధికారులు పనిచేయాలన్నారు. షాడోస్ ఎన్జీవో డైరెక్టర్ డాక్టర్ డేవిడ్ సన్ సాల్మన్ చేసిన పలు సూచనలపై అధికారులు చర్చించారు. జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ శేషు కుమార్, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రోహిణి రత్నశ్రీ, పాల్గొన్నారు.





# అన్నపూర్ణదేవిగా అమ్మ దర్శనం

### వాసవి అమ్మవారికి ధన్యాభిషేకం నిర్వహించిన శిద్దా లక్ష్మిపద్మావతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మూడో రోజు శనివారం శ్రీ పార్వతీదేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయదాతల కుంకుమ అర్చన, నవావరణ పూజ, నగేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు అర్యవైశ్య మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్ర నామసోస్త్రం, పారా యణం, నైవేద్యం, హారతి, తీర్థప్రసాదాల వినియోగం నిర్వహించారు. శ్రీదేవి శరన్నవరాత్రి సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో మహిళా భక్తులతో కలసి అమ్మవారికి ధాన్యాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వయంగా తీసుకువచ్చిన ధాన్యంతో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించడం విశేషంగా జరిగింది. ఆదివారం శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శన భాగ్యం కలిగిస్తారని అర్చకులు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదంశెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, సువర్చల, ఏ.అరుణలు పాల్గొన్నారు.



## దామచర్ల, నూకసానికి నారపుశెట్టి శుభాకాంక్షలు





దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌లు దామచర్ల సత్య, నూకసాని బాలాజీ దర్శి మాజీ ఎమెల్యే నారపు శెట్టి పాపారావు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మరి టైం కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీని మాజీ ఎమెల్యే పాపారావు కలసి శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ లో దామచర్ల సత్య, నూకసాని బాలాజీని కలసి అభినందనలు తెలిపారు. ఇరువురు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని పాపారావు కోరారు. సత్య, బాలాజీ పూలమాల శాలువాతో సన్మానించారు. ఆయన వెంట నియోజ కవర్గం లోని టిడిపి నాయ కులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరికి రూ.15 లక్షల చెక్కు అందజేత



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఇటీవల వరదల కారణంగా ముంపునకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులకు చేయూత నిచ్చేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకీ 15 లక్షల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పత్తిపాటి సురేష్, ఇంటూరి ఆంజనేయులు, చెరుకూరి అంజిబాబు, కన్నెగంటి శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్ రజాక్, కామినేని జనార్ధన్, మండల టిడిపి అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దామచర్ల సత్యకు పయ్యావుల ప్రసాద్ శుభాకాంక్షలు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యని పుల్లలచెరువు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నూకసాని బాలాజీకి విజయవాడలోని వారి ఛాంబర్‌లో పుల్లలచెరువు టీడీపీ యాదవ్ నాయకుడు కాయాకోకుల ఎల్లయ్య, టీడీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సి.వి.ఎల్.ఆర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన అన్నా రాంబాబు



మార్కాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని వేములకోట గ్రామంలో కోమటికుంట సమీపంలో సి.వి.ఎల్.ఆర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం వైసీపీ సమనవ్యకర్త అన్నా వెంకట రాంబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దామచర్ల సత్యకు మండల టీడీపీ నేతలు అభినందనలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మంగళగిరిలో శనివారం మారీ టైం బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన దామచర్ల సత్య ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మండలం నుంచి మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో భారీగా టిడిపి నేతలు మంగళగిరికి తరలి వెళ్లారు. అయితే కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు మారిటైమ్ బోర్డ్ కార్పొరే షన్ చైర్మన్‌గా నియమితులైన దామచన సత్యకు ఘనంగా సాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ దామచర్ల కుటుంబంలో తాతయ్య అడుగుజాడలో నడిచే వ్యక్తి దామచర్ల సత్యాన్ని మరోసారి గుర్తు చేశారు. టిడిపి ప్రభుత్వం పేద ప్రభుత్వం అనే ఉద్దేశంతో ప్రజల కోసం పనిచేసే వ్యక్తి దామచర్ల సత్య అని ఆయన తెలిపారు. అయితే పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తి దామచర్ల సత్యాన్ని గర్వంగా చెప్పుకోవచ్చు అన్నారు పార్టీ కోసం పని చేసే వాళ్ళని టిడిపి ప్రభుత్వం రాగానే గుర్తించుకుని నామినేట్ పదవుల్లో భాగంగా దామచర్ల సత్యకు మాని టైన్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇవ్వడం గర్వంగా ఉం దన్నారు. ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడు తూ మనవడిగా పుట్టడం తన అదృష్టం అన్నారు. అత ని అడుగుజాడల్లోనే నడుస్తాను తప్ప ఇచ్చిన మాటను ప్రజలను కొండేపి నియోజకవర్గానికి వదిలిపెట్టే వెళ్లే సమస్య ఉండదని మరోసారి గుర్తు చేశారు. పదవులు ముఖ్యం కాదని పార్టీ కోసం పనిచేయటమే తన లక్ష్యమన్నారు.

# ఇసుక రీచ్‌లను పరిశీలించిన కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇసుక రేవుల లభ్యత ఆధారంగా ఇసుక రేవులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కొల్లూరు మండలంలోని గాజుల లంక, జువ్వలపాలెం గ్రామాలలో ఇసుక రేవులను జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్‌జైన్‌లు శనివారం పరిశీలించా రు.కృష్ణానది పరివాహక ప్రాంతాలలో నాణ్యమైన ఇసు క లభ్యత ఉందని కలెక్టర్ చెప్పారు. కృష్ణా నది పరివా హక ప్రాంతమైన జువ్వలపాలెం, గాజుల లంక రేవుల వద్ద 1.50 లక్షల టన్నుల ఇసుక లభ్యత ఉన్నట్లు గుర్తించామన్నారు. నీటి ప్రవాహం కొంత తగ్గిన తర్వాత అక్టోబర్ 15 నుంచి ఇసుక రేవులు ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక రేవులు అందుబాటులోకి వస్తే జిల్లాలో ఇసుక కొరత తీరు తుందన్నారు.ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, మైన్స్ ఏడి రాజేష్, డివిజన్, మండల స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.

# రవాణా శాఖ సేవలు ఆన్లైన్ లోనే: డిటిఓ టి.కే. పరందామ రెడ్డి



బాపట్ల, మేజర్‌న్యూస్: రవాణా శాఖకు సంబంధించిన అన్ని రకాల పౌర సేవలు ఆన్ లైన్ లో పొందవచ్చునని బాపట్ల జిల్లా రవాణా అధికారి టి. కే.పరందామరెడ్డి తెలిపారు. సాధారణ బదిలీలలో భాగంగా పల్నాడు రవాణా అధికారిగా విధులు నిర్వహిస్తున్న పరంధామరెడ్డి బాపట్ల జిల్లా రవాణా అధికారిగా బదిలీపై వచ్చి విధులలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా శాఖకు సంబంధించి అన్ని రకాల పౌర సేవలు ఆన్లైన్ లో పొందవచ్చునని బాపట్ల జిల్లా రవాణా అధికారి పీకే పరంధామరెడ్డి తెలిపారు. 2018 నుంచి ప్రభుత్వం ఆన్లైన్ సేవలు తెచ్చిందని పేర్కొన్నారు. ఎటువంటి సేవలు పొందాల్సి ఉన్న కార్యాలయాలకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. ఎల్ ఎల్ ఆర్, డి ఎల్ ఎఫ్ సి, వంటి సేవలకు మాత్రమే కార్యాలయానికి రావాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్లో వచ్చిన ప్రతి దరఖాస్తు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు పరిశీలించి ఆన్లైన్లోనే అప్రూవల్ చేస్తారని తెలిపారు. ఎవరైనా కామన్ సర్వీస్ సెంటర్లో ప్రభుత్వం నిర్దేశించిన రుసుము మినహా అదనంగా అడిగితే నేరుగా తనకు ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. బాపట్ల జిల్లా పరిధిలో రోడ్డు రవాణా సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రయత్నిస్తున్నానని, రవాణా శాఖకు సంబంధించి ఎటువంటి సమస్యనైనా పరిష్కరించుటకు కృషి చేస్తానని నేటి దినపత్రిక సూర్య రిపోర్టర్‌తో తెలిపారు.

# రైజ్‌లో అంబరాన్ని అంటిన ఫ్రెషర్స్ డే సంబరాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణసాయి గ్రూప్ కళాశాలలలో ఫ్రెషర్స్ డే సంబరాలను విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాలల సెక్రటరీ, కరెస్పాండంట్ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బి.టెక్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరము విద్యార్థులు పాల్గొని ప్రారంభ కార్యక్రమంలో విద్యార్థులు పలురకాల సంగీత వాయిద్యాలతో చేసిన సంగీత కార్యక్రమం (రైజ్ రిథమ్) మరియు వివిధ రకములైన నృత్యాలతో అందరిని అలరించారని కళాశాలల చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని తమ తోటి విద్యార్థులను ఎలా గౌరవించాలి, సీనియర్ విధ్యార్థులనుండి వారి అనుభవాలను తెలుసుకొని భవిష్యత్తును అందముగా తీర్చిదిద్దుకోవాలని తెలియచేస్తూ , గత విద్యా సంవత్సరములో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి విద్యార్థులకు బీటెక్ 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్షలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాగ చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, సంబంధిత విభాగాధిపతులు చేతులమీదుగా ప్రశంసా పత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

## ధనలక్ష్మి దేవి అలంకారంలో ఈశ్వరి దేవి



దొనకొండ, మేజర్‌న్యూస్: ఆనంద ఆశ్రమంలో ఘనంగా దేవీ నవరాత్రి మహోత్సవాలు మూడవరోజు ఆశ్వయుజ శుద్ధ తదియ శరన్నవరాత్రుల్లో భాగంగా ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ ఈశ్వరిమహ దేవి శ్రీ ధనలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. శ్రీ గోవింద మామ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజ లు అలంకరణ చేశారు ఉదయం నుండి పంచా మృత అభిషేకాలు శ్రీ ధనలక్ష్మి అష్టోత్తర శతనామావళి సాముహిక కుంకుమ పూజలు చేశారు. తదనంతరం ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. పురోహితులు మనీ బాబు శర్మ తీర్థ ప్రసాదాలు అందించారు.ఉభయ దాతలు పెద్దన్నపాలెం గ్రామం వాస్తవ్యులు దగ్గుల చిన్న మం గారెడ్డి, రత్తమ్మ దంపతులు అల్పాహారం వితరణ చేశారు.

## నుకసాని బాలాజీకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నుకసాని బాలాజీ ని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం విజయ వాడ కార్యాలయంలో బాలాజీ పదవీ బాధ్యతల స్వీకర ణ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణప్రసాద్ ఆయనను అభిన ందించారు. బాలాజీ పార్టీకి చేసిన కృషిని గుర్తించి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తగు గుర్తింపునిస్తూ మంచి పదవీ ఇచ్చారని, సమర్ధవంతంగా ఆ బాధ్యతలు నిర్వర్తిస్తు పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పని చేయాలని ఆకాంక్షించారు. తదనంతరం విజయవాడలో ఉన్న లిడ్ క్యాప్ కార్యాలయాన్ని సందర్శించిన ఎంపీ అక్కడ తయా రవుతున్న ఉత్పత్తులను పరిశీలించారు. గతంలో ఎంపీ లిడ్ క్యాప్ అధికారిగా ఉన్నప్పుడు అమలు చేసిన సంస్కరణలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## పలు కార్పొరేషన్ చైర్మన్‌లను కలిసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ





బాపట్ల, మేజర్‌న్యూస్: కార్పొరేషన్ చైర్మన్‌లు గా నియ మితులు అయ్యి శనివారం ఉదయం బాధ్యతలు స్వీక రించిన ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యను మర్యా దపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బాప ట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన



మార్కాపురం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక డిఎస్పి నాగరాజు ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో మార్కాపూర్ పట్టణంలోని ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రహదారి భద్రతపై స్థానిక సీఐ సుబ్బారావు ఆటో డ్రైవర్లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ స్టాండ్‌లకు చెందిన సుమారు 170 మంది ఆటో డ్రైవర్లు పాల్గొ న్నారు. అనంతరం ట్రాఫిక్ నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కాపూర్ పట్టణ ఎస్సై సైదా బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరువు పోయిందని ఆత్మహత్య చేసుకున్న యువకుడు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఉప్పరపాలానికి చెందిన ఈవూరి నాగరాజు వృత్తి రీత్యా బిర్యానీ పాయింట్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని కర్లపాలెం వెళ్లే రహదారిలో నాగరాజు కాలవ వద్ద వెళ్లి వాహనాన్ని నిలిపి వంతెన పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అటుగా వెళుతున్న ప్రయాణికులు గమనించి వెతికే ప్రయత్నం చేశారు చీకటి పడటంతో లాభం లేకుండా పోయింది. శనివారం ఉదయం మరబోట్లు సాయంతో తల్లిదండ్రుల విజ్ఞప్తిపై పోలీసుల ఆదేశాలతో గజ ఈతగాళ్లు వెతకగా నీళ్లలో తేలి ఆడుతూ ఉండటంతో ఒడ్డుకు తీసుకువచ్చారు రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పంచనామాల నిర్వహణకు బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. వివాహేతర సంబంధం బయటకు పొక్కిందని పరువు పోయిందని తలంచి ఆత్మహత్యకు పాల్పడ్డాడని బంధువులు తెలిపారు.

## నూతన ఎస్సైగా జి.ప్రేమ్ కుమార్



కొండేపి, మేజర్‌న్యూస్: కొండేపి నూతన ఎస్సైగా జి.ప్రేమ్ కుమార్ శనివారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మం డలంలో ప్రధాన సమస్యలపై దృష్టిసారించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మండల కేంద్ర మైన కొండేపిలో ట్రాఫిక్ సమస్య లేకుండా పరిష్కరిం చడం జరుగుతుందన్నారు.

## జడ్పీ ఉప ముఖ్యకార్య నిర్వహణాధికారిగా బాలమ్మ



ఒంగోలు, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లాలో డ్వామా డిపార్టు మెంటు నందు ఏపిడి తెనాలిగా పనిచేయుచూ బదిలీపై ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి, జిల్లా ప్రజాపరిషత్, ప్రకాశం జిల్లా నియంచిబడిన పావులూరి బాలమ్మ జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

## అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డుకు మల్లికార్జున రావు ఎంపిక



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ హర్ష ఇండియన్ హైస్కూ ల్ డైరెక్టర్ మూడమంచు మల్లికా ర్జున రావు అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డుకు ఎంపికయ్యారు. ఇంటర్నేష న ల్ టీచర్స్ డే సంద ర్భంగా అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఈ నెల 20న నాగార్జున యూనివర్సిటీలో జరిగే కార్యక్ర మంలో ఈ అవార్డును ఆయన అందుకోనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

## చంద్ర ఘంటాదుర్గా అవతారంలో బాలాత్రిపుర సుందరి దేవి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: చంద్ర ఘంటా దుర్గా, దుర్గాదేవి తొమ్మిది అవతారాల్లో మూడవ అవతారం. భక్తులు ఈ అమ్మవారిని చంద్ర ఖండ, చండికా, రణచండీ అని కూడా పిలుస్తారు. చంద్రఘంటా అంటే అర్ధచంద్రాకారంతో, గంట కలగి ఉన్నది అని అర్థం. నవరాత్రులలో పూజించే నవదుర్గల్లో మూడో అవతారమైన చంద్రఘంటా దేవి ధైర్యానికీ, శక్తికీ, తేజస్సుకూ ప్రతీకగా భక్తులు భావిస్తారు. ఆమె తన తేజస్సుతో పూజించినవారి పాపాలు, ఈతిబాధలు, రోగాలు, మానసిక రుగ్మతలు, భూత భయాలు దూరం చేస్తుందన్నారు.

# సర్వసభ్య సమావేశాన్ని గౌరవించాలి



కొమరోలు, మేజర్‌న్యూస్: సమస్యల పరిష్కార వేదికగా సర్వసభ్య సమావేశాన్ని గౌరవించాలని తద్వారా మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ అమూల్య, ఇంచార్జ్ ఎంపీడీవో మస్తాన్ వలీలు శనివారం మండల పరిషత్ కార్యాలయ మందిరంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ అమూల్య అధ్యక్షత వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారులను అడిగిన సమస్యలకు అధికారులు ఆ సమస్యలను తిరిగి సమస్యల సమావేశం వచ్చేనాటికి పరిష్కరించుకొని వస్తే బాగుంటుందని పదేపదే సర్వసభ్య సమావేశంలో ఒకే సమస్య గురించి గుర్తు చేయడం పద్ధతిగా ఉండదని కావున మండలంలోని ఆయా శాఖల అధికా రులందరూ దీనిని గుర్తుంచుకొని ఎప్పటికప్పుడు సమస్య లను పరిష్కరించుకుంటూ మండలాభివృద్ధికి తోడ్పడాలని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పం చులు, డాక్టర్లు రజిత భాను, వినోద్ కుమార్, డిప్యూటీ తాసి ల్దార్ వెంకటయ్య, ఎంఈఓ వెంకటరత్నం, ఏఈలు శ్రీనివా సులు, వీరయ్య, కృష్ణారెడ్డి ,హార్టికల్చర్ అధికారి విష్ణు ప్రియ, వ్యవసాయ అధికారి రాజశ్రీ, ఏపీవో మహాలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత, మరియు పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన మల్లయ్య



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మంగళగిరిలోని ఉండవల్లి నివాసంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుని మర్యాద పూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య లోకేష్ బాబుకి యర్రగొండపాలెం నియోజకవర్గంలో గూడూరి ఎరిక్షన్ బాబు ఓటమి చెందిన గల కారణాలు ఇప్పుడు జరుగుతున్న పరిణామాలపై క్లుప్తంగా వివరించటం జరిగింది. అన్నారు. దానికి అయన స్పందిస్తూ నాలుగు సంవత్సరాలు నిరంతరం ప్రజల్లో ఉన్న నాయకుడు ఓడి పోవటం చాలా బాధ కలిగింది నాకు అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలు నాయకులు ఇప్పటి నుంచే ఓటమికి గల కారణాలను బేరీజు వేసుకుని 2029 ఎలక్షన్స్‌లో గూడూరి ఎరిక్షన్ బాబు గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. మన ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు ఓటమి చెందిన కూడా కార్యకర్తలు, నాయకులకు అన్ని విధాలా అండగా ఉంటున్నారు. అలాగే మా ఇంచార్జీకి మీరు అండగా ఉండాలని కోరటం జరిగింది. దానికి లోకేష్ బాబు సమాధానం ఇస్తూ మన పార్టీ అధినేత చంద్రబాబు నేను పార్టీ అన్ని విధాలా ఎరిక్షన్ బాబుకి అండగా ఉంటాం అని నవ్వుతూ సమాధానం చెప్పారని ఈదర మల్లయ్య తెలిపారు.

## పలువురు చైర్మన్లకు ఎమ్మెల్యే ముత్తుముల శుభాకాంక్షలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఏపీ టూరిజం, 20 సూత్రాల కమిటీ, ఏపి ఎల్ఎల్‌సి చైర్మన్లుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నూకసాని బాలాజీ, శివరామరాజు, లంకా దినకర్ బాబుకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వై.పాలెం టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఏరిక్సన్ బాబు, టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరిగి పలు కుటుంబాల్లో కోలుకోలేని శోకాన్ని మిగిలిస్తున్నాయాని వెలిగండ్ల ఎస్సై మధుసూదన్ రావు అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు శనివారం వెలిగండ్లలో ద్విచక్ర వాహదారులకు ఉచి తంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ఉండడంవల్ల ప్రాణాపా యం ఉం డదని మన ప్రాణాలు మన కంటే మనపై ఆధారపడి మన కోసం ఎదురు చూస్తున్న మన కుటుంబ సభ్యులకు చా లా ముఖ్యమని తెలపారు. ముఖ్యంగా మైనర్ యువ కులకు బైకులు ఇవ్వద్దని ఇస్తే తల్లిదండ్రులదే బాధ్యత యువకులు బైకులను మితిమీరిన వేగంతో నడిపితే లైసెన్స్‌తో పాటు వాహనలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ శీను, రైటర్ అచ్చిరెడ్డి, సిబ్బంది పాల్గొ న్నారు.

## భైరవకోనలో ఆర్డీఓ దంపతులు పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో శనివారం నూతనంగా కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారిగా భాద్యతలు చేపట్టిన జి.కేశవర్ధనరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా ఆర్డీఓ దంపతులు స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి సూచనలతో దేవస్థానం అర్చకులు ఆర్డీఓ దంపతులను పులమాలవేసి దేవస్థానం పట్టువస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం భైరవకోన విశిష్టతను అర్చకులు ఆర్డీఓ దంపతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ జి.కేశవర్ధనరెడ్డి దంపతుల వెంట డిటి పి.వెంకటేశ్వర్లు, రమేష్, రెవెన్యూ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

## నూకసానిని కలిసిన శివకుమారి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు గ్రా మానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు దోసపాటి శివకు మారి ఒంగో లులోని టిడిపి ఆఫీసులో నూకసాని బాలాజీని, ప్రకాశం జిల్లా డైనమిక్ లీడర్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని మర్యాదపూర్వ కంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ప్రత్యే కంగా మహిళలకు అన్ని రంగా లలో ప్రాధాన్యత ఇవ్వాలని మహిళలం దరూ మన పార్టీ వెంటే ఉంటారని తమ వంతు సహకారం అందించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా బట్టీలపై దాడులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగుంట్ల అటవీ ప్రాంతంలో ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు పెద్ద దోర్నాల ఎస్సై మహేష్ తన సిబ్బందితో రాబడిన సమాచారంతో నల్లగుంట్ల అటవీ ప్రాంతంలో సుమారు 100 లీటర్ల నాటు సారాయి తయారు చేయడానికి ఉపయోగించే బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో పెద్ద దోర్నాల ఎస్సై వి.మహేష్, రైటర్ మోహన్, గురు బాబు, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కనిగిరి నుండి వేములపాడు రోడ్డులో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాలలో మాదకత ద్రవ్యాలు మత్తు పానీయాలు సరఫరా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని వాహన దారులు ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయటం వలన ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అనంతరం పత్రాలు లేని వాహనాలకు ఈ చలానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

## గుంటక వెంకటసుబ్బారెడ్డి మృతి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పలపాడు పంచాయతీలోని వీరగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు గుంటక వెంకట సుబ్బారెడ్డి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కోటపాటి శేషయ్య వెండి దండి గోపాల్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. సుబ్బారెడ్డి కుటుంబానికి తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటుందని తెలియ జేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు విరివిగా పాల్గొని నివాళులర్పించారు.

## కె.వి పాలెం సమస్యలపై ఎంపీడీవోకు ఎంపీటీసీ అశ్విని వినతి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కె.వి పాలెం గ్రామ ప్రజలు తాగునీటి కొరకు మంచి నీరు, చేతి పంపులు, డ్రైనేజ్, స్మశానం మెరకు, ప్రాథమిక పాటశాల మరమత్తులు తదితర సమస్యలపై చీమకుర్తి ఎంపీడీవో రాఘవేంద్రకు కె.వి పాలెం ఎంపీటీసీ వేమ అశ్విని వినతి పత్రం అందజేశారు. కూనంనేని వారి పాలెం గ్రామంలో 600 కుటుంబాలు నివాస ఉంటున్నాము, మా గ్రామంలో మంచినీటి సమస్య వుంది వాటర్ లో ఫ్లోరిన్ బాగా ఎక్కువగా ఉండటం వలన గ్రామ ప్రజలకు అనేకమందికి కిడ్నీ రోగాల బారిన పడి కుటుంబాలు దెబ్బతిని పోతున్నాయి, రామతీర్థం జలాశయానికి అతి దగ్గరలో ఉన్న మా గ్రామానికి సాగర్ నీరు అందటం లేదు. అనేక మార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయిన ప్రతి సమావేశం అప్పుడు వర్క్ అయిపోయింది అంటున్నారు.కాని ఇప్పటికీ పరిష్కారం కాలేదు ఇప్పుడైనా మా గ్రామానికి మంచినీరు అందించి గ్రామ ప్రజలను ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాం. కె.వి పాలెం గ్రామంలో మంచినీళ్ళ, బోర్లు కావాలని అడిగి ఉన్నాను. మాజీ ఎమ్మెల్యే సమావేశానికి వచ్చినప్పుడు ఇమ్మీడియేట్లుగా బోర్లు వేయించండి అని చెప్పారు ఇప్పటికీ రెండున్నర సంవత్సరం అవుతుంది ఇంతవరకు ఒక్క బోరు కూడా మా గ్రామంలో వెయ్యలేదు గ్రామంలో బోర్లు అవసరం ఎక్కువగా ఉంది కావున గమనించి మంచినీటి బోర్లు (చేతి పంపులు) వేయించవలసిందిగా కోరుతున్నాము. ఇంకా కె.వి పాలెం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో స్లాబ్ పెచ్చుకులు ఊడి పడుతున్నందువలన ఆ స్లాప్ మరమ్మత్తుల కొరకు నిధులు కేటాయించి కె.వి పాలెంలోని సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఎంపీటీసీ వేమా అశ్విని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## పంచాయతీ ఈఓ వైఖరి మార్చుకోవాలి



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఈపురుపాలెం గ్రామంలో ఆర్ అండ్ బి స్థలంలో అక్రమ ఆక్రమణలు ఉన్నాయంటూ పంచాయతీ ఈ ఓ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ అక్కడి ప్రజలు ఖండించారు. ఈ సందర్భంగా దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని మాట్లాడుతూ గత డెబ్బై ఏళ్లగా ఇక్కడ గృహాలు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని అయితే ఇటీవల ఈపురుపాలెం పంచాయతీ ఈఓ ఆయనకు హైకోర్టు నుండి నోటీసులు వచ్చాయంటూ ఖాళీ చేయమని లేకపోతే బుల్డోజర్లతో ఇళ్ళు కూల్చేస్తామని నోటీసులు ఇచ్చారన్నారు. తహసీల్దార్ నేరుగా వచ్చి ఈ వ్యవహారం తమ పరిధిలోది కాదని ఆర్ అండ్ బి పరిధిలోదని చెప్పి వెళ్ళిపోతే పంచాయతీ ఈఓ మాత్రం తమను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దళితులను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు పెడుతున్న ఏవో తమ విధానం మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

## తాళ్లూరు ఎంఈఓ ఇంట్లో దొంగతనం

### లక్ష నగదు, 64 గ్రాముల బంగారం అపహరణ



అద్దంకి మేజర్ న్యూస్: తాళ్లూరు ఎంఈవో జీ సుబ్బయ్య ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగలు పడ్డారు. దంపతులు గదిలో నిద్రిస్తుండగా లోపలకు ప్రవేశించిన దొంగలు మరోగదిలోని బీరువాలో దాచుకున్న రూ లక్ష నగదు, 64 గ్రాముల బంగారం అపహరించుకెళ్లారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి జరగ్గా శనివారం ఉదయం ఎంఈఓ దంపతులు గుర్తించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు తాళ్లూరు ఎంఈవోగా జీ.సుబ్బయ్య, పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా ఆయన భార్య సుబ్బలక్ష్మి పనిచేస్తున్నారు. వాసవినగర్ లోని శివారు గృహంలో ఇంటి కిందభాగం అద్దెకు ఇవ్వగా పైఅంతస్తులో ఎంఈఓ దంపతులు నివాసముంటున్నారు.శుక్రవారం రాత్రి ఇంట్లో పడుకున్న వీరు శనివారం ఉదయం 5.15 గంటలకు లేచి చూసి దొంగతనం జరిగినట్లు గుర్తించారు.

బీరువాలో దాచుకున్న లక్ష నగదు తోపాటు మొత్తం తొమ్మిది బంగారపు వస్తువులు కలిపి 64 గ్రాములు అపహరణకు గురైనట్లు నిర్ధారించుకున్నారు. ఆమేరకు అద్దంకి పోలీసులకు ఎంఈవో జీ సుబ్బయ్య ఫిర్యాదు చేయడంతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాపట్లకు చెందిన క్లూస్ బృందం సంఘటనా స్థలాన్ని సందర్శించి వేలిముద్రలు సేకరించారు.

## ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



అద్దంకి, మేజర్‌న్యూస్: శ్రీదాస భారతీయ జానపద కళాక్షేత్రం ఆద్వర్యంలో అంతర్జాతీయ ఉపాద్యాయ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మెయిన్ రోడ్డులో గల ప్రియదర్శిని ఫర్నిచర్ షాప్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాద్యాయులు నిమ్మరాజు నాగేశ్వరరావు ను సన్మానించారు. ప్రముఖ కవి రిటైర్డ్ టీచర్ చెన్నుపాటి రామాంజనేయులు మాట్లాడుతూ నిమ్మరాజు నాగేశ్వరరావు చాలా మంచివ్యక్తి, వృతి రీత్యా ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విధ్యావంతులుగా తీర్చిదిద్దారు. రిటైర్డ్ తరువాత సమాజసేవలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తు, ఒక కవిగా ప్రముఖుల జీవిత చరిత్రలు రాస్తూ అనేకమందిచే మన్ననలను పొందుతున్నారన్నారు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లడుతూ నాగేశ్వరరావుని సన్మానించడం చాలా ఆనందముగా ఉందన్నారు. ముందుగా చెన్నుపాటి రామాంజనేయులు, జ్యోతి చంద్రమౌళి,రిటైర్డ్ ఆర్ జే డి ఉబ్బా దేవపాలన శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమములో ప్రముఖ సాహితీ విశ్లేషకులు అన్నమనేని వెంకటరావు, శ్రీదాస భారతీయ జానపద కళాక్షేత్రం అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరరావు, బుద్దిస్ట్ సొసైటీ అధ్యక్షులు తాళ్ళూరి బాబూరావు, రిటైర్డ్ టీచర్ షేక్ మస్తాన్, జ్యోతి కోటేశ్వరరావు, ప్రతిభామూర్తులు నిర్వహణ అధ్యక్షుడు పసుమర్తి చిన కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి దేవి అలంకరణలో అనఘాలక్ష్మి అమ్మవారు



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్లో గల ధన్వంతరీ దత్తపాదుకా క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా శ్రీ ధన్వంతరీ దత్తాత్రేయ స్వామికి,శ్రీ ఉమాసహిత సచ్చిదానందేశ్వరస్వామికి క్షీరాభిషేకం, ప్రాతఃకాల షోడశోపచారపూజ, మాధ్యాహ్నిక షోడశోపచార పూజ, మహానివేదన నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ జరిగాయి. సాయంత్రం శ్రీ చక్రసహిత శ్రీ అనఘాలక్ష్మి అమ్మవారికి, ప్రదోషకాలార్చన, షోడశోపచార పూజ, శ్రీలలితా సహస్రనామం, త్రిశతి, దేవీఖడ్గమాల పారాయణ సామూహిక కుంకుమార్చన, రాత్రి 9 గంటలకు నివేదన, నీరాజన మంత్రపుష్పం, శ్రీ దత్త కాగడ హారతి, ఊయల సేవ అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది. ఉత్సవాలలో మూడవరోజు అనగా లక్ష్మి అమ్మవారిని శ్రీ గాయత్రీ దేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. కార్యక్రమాలన్నియు ఆలయ నిర్వహకులు నాగసూరి హనుమత్ పసాద్ ఆధ్వర్యంలో జరిగాయి.

## సోమవారంతో ముగియనున్న ఈ కే ఎట్కా సి



అద్దంకి మేజర్‌న్యూస్: పంటలు సాగుచేసిన రైతులు సోమవారం లోపు ఈ కే ఎట్కా సి పూర్తి కావాలని మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని కలవకూరులో శనివారం సూపర్ చెక్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలం లో 8358 ఎకరాలు 100 శాతం ఈ పంట నమోదు చేశామని ఈ కే ఎట్కా సి 99.6 శాతం ఇప్పటి వరకు నమోదు చేశామని ఇంకా మండలం లో 10 మంది రైతులు పెండింగ్ ఉన్నారని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాల కులు, మండల వ్యవసాయాధికారి కి 520 రికార్డులు సూపర్ చెక్ ద్వారా తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్తి అయిన తరువాత సామాజిక తనిఖీ మరియు గ్రామసభ నిర్వహించి తుది జాబితాను గ్రామ సచివాలయం వద్ద ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.

## లలితా దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు



అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ చక్ర సహిత శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయములో 53వ దేవి శరన్నవరాత్రి మహోత్సవ సందర్భంగా మూడవ రోజు శనివారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు లలితాదేవి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. కార్యక్రమాలను పాలకమండలి ఛైర్మన్ ఊటుకూరు రామకోటేశ్వరరావు నేతృత్వంలో సభ్యులు పర్యవేక్షించారు.

## మౌలానగర్ లో దొంగతనం కేసు నమోదు

అద్దంకి మేజర్‌న్యూస్: ఉత్తర అద్దంకి మౌలానగర్ లో దొంగతనం జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు.ఈ సంఘటనపై బాధితురాలు కర్లపూడి, సుజాత పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా తెలిపారు. ఆయన అందించిన సమాచారం మేరకు బాదితురాలు మౌలానగర్లో కుట్టుమిషన్ నడుపుకుంటూ జీవనం సాగిస్తుంది. గతనెల 30వ తేదీ ప్రకాశం జిల్లా కురిచేడు లోని పుట్టిల్లుకు వెళ్లింది. ఈనెల 3వ తేదీ సాయంత్రం ఇంటికి చేరుకుంది. తలుపు, బీరువా తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గుర్తించింది. బీరువాలో ఉన్న 20 వేల నగదు, ఎనిమిది గ్రాముల బంగారం, వెండి వస్తువులు, సరుకులు అపహరించుకు పోయినట్లు ఫిర్యాదులో పేర్కొంది. వీటి విలువ సుమారు 80 వేలుగా నిర్ణయించారు. ఆమేరకు శుక్రవారం రాత్రి అద్దంకి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేసిన మహేంద్రనాథ్



చీరాల, మేజర్‌న్యూస్: ఆపదలో నేనున్నానని భరోసా ఇచ్చి సిఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహకారం అందించిన చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్యకు కృతజ్ఞతలని శ్రీరామ్ బాలాజీ రావు అన్నారు. చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీరామ్ బాలాజీ రావు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి రూ.1,50,000లు మంజూరు చెయ్యగా చెక్కును శనివారం చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అందజేశారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ మాట్లాడుతూ సేవ చేసేందుకే రాజకీయాలలోకి తన తండ్రి మాలకొండయ్య వచ్చారని నిరంతరం ప్రజలలో వుండే ఆయన ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. అనంతరం తమకు అండగా నిలిచిన శాసనసభ్యులు మాలకొండయ్యకి బాధితులు ధన్యవాదాలు తెలిపారు.

## త్రిముఖ దుర్గాంబ అన్నపూర్ణాదేవీ శాఖాంబరీగా పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవ కోనలో విజయదశమి పండుగ సందర్భంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడవరోజు శనివారం అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి స్వామివార్లకు పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు.అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణ చేసి దేవస్థానం అర్చకులు కె.వెంకటనరసయ్య,పి.రామ్మూర్తి అధ్వర్యంలో అర్చకబృందం వివిధ హెూమపూజలు నిర్వహించి అనంతరం నైవేద్యం సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు ఉభయదాతలు,భక్తులు పాల్గొని పూజలుచేసి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా దేవస్థానం ఆవరణను రకరకాల కూరగాయలతో అలంకరించారు. ఈపూజాకార్యక్రమంలో మాజీఎంపిపి తోడేటి పెదఅల్లూరయ్య, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటి గోపి, యం.శ్యామసుందరరాజు, తిరుపతిరాజు, దేవస్థానం అర్చకులు, పలువురు భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



చీరాల, మేజర్‌న్యూస్: కారంచేడు మండలంలోని స్వర్ణ గ్రామసమీపంలో ఓ వాహనంలోఅక్రమంగా తరలిస్తున్న 50 కిలోల 50 బస్తాల పిడిఎస్ రైస్‌ను పోలీసులు పట్టుకున్నారు. వాహనంతో సహా బియ్యాన్ని కారంచేడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహన డ్రైవర్ తోసహ వాహనంలో ప్రయాణిస్తున్న మరో వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. చీరాల దండుబాటలోని ఆదినారాయణ రేషన్ షాపు నుండి బియ్యాన్ని తరలిస్తున్నట్లుగా పోలీసులకు విచారణలో డ్రైవర్ వెల్లడించారు.

ఈ అక్రమ రేషన్ మాఫీయాను వేటపాలేంకు చెందిన మోటుపల్లి వెంకట్రావుగా పోలీసులు గుర్తించారు.కేసు దర్యాప్తు చేపట్టారు. నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా రేషన్‌ను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకట్రావు తేలిపారు.

## ఎమ్మెల్యే కొండయ్యకి వినతి

చీరాల, మేజర్‌న్యూస్: పిడుగురాళ్ల-వాడరేవు జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చీరాల మండలం కీర్తివారిపాలెంలో ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులు ఎమ్మెల్యే కొండయ్యకు వినతి పత్రం అందజేశారు. కారులో అటుగా వెళ్తున్న ఎమ్మెల్యేకు అక్కడి ప్రజలు తమ మొర చెప్పుకున్నారు ఇల్లును కోల్పోయే వారికి ఖచ్చితంగా మరొకచోట ఇల్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే వారికి హామి ఇచ్చారు.






# నామినేటెడ్ పదవుల్లో కొలువుతీరిన నేతలు



### పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నామినేటెడ్ పదవీల్లో నేతలు కొలువుతీరారు. మంగళ గిరిలోని వారి కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో అభినందనలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్‌గా దామచర్ల సత్య, ఏపిఐఐసి ఛైర్మన్‌గా మంత్రిన రామరాజు, శాప్ ఛైర్మన్‌గా రవి నాయుడు, 20 సూత్రాల అమలు ఛైర్మన్‌గా లంకా దినకర్‌లు బాధ్యతలు స్వీకరించారు. వారి ఛాంబర్లకు వెళ్లి పుష్ప గుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.



# నిబంధనలకు తిలోధకాలు

### కాలువలో పైప్‌లు కల్వర్ట్ నిర్మాణం

### కొరవడిన అధికారులు పర్యవేక్షణ

దర్శి మేజర్‌న్యూస్: వడ్డించే వాడు మన వాడు ఎ పంక్తిలో కూర్చున్న సరే అనే పందాంగా ఎన్. ఎస్. పి అధికారులు తీరు ఉందని పలువురు రైతులు అంటున్నారు. సామాన్య లు తూము లు వేసుకోవాలన్నా, చిన్న పాటి పని చేసుకోవాలన్నా రైతులకు పలు నిబంధనలు వర్తిస్తాయి. బడా బాబులు, రియల్టర్ కు ఇవేమి వర్తించవు అన్న మాదిరిగా ఉందిని పలువురు రైతులు అంటున్నారు. దర్శికి కూత వేటు దూరంలో ఉన్న వీరయా పాలెం సాగర్ పై కాలువలో యాదేచ్ఛగా తూములు వేసి వెంచరుకు వెళ్లేందుకు కల్వర్ట్ ఏర్పాటు చేశారు. ఇవి ఏమి సంబదించిన అధికారులకు పట్టలేదు. వీరయా పాలెం మేజర్‌కు గతంలో అధికారులు సిమెంట్‌తో లైనింగ్ ఏర్పాటు. రైల్వే ట్రాక్ పక్కన గల వీరయా పాలెం మేజర్ ప్రక్కన గల పొలంలో వెంచర్ వేయటానికి పొలం ను చదును చేశారు. రాక పోకలకు సాగర్ కాలువలో పైప్‌లతో కల్వర్ట్‌లు ఏర్పాటుచేసి సాగర్ కాలువలో కల్వర్ట్ ఏర్పాటు చేయటం నిబంధనలు కు విరుద్ధం. తప్పనిసరి పరిస్థితులులో ఏర్పాటు చేయాలంటే ఉన్నతధికారులు అనుమతి తప్పనిసరి. ఎటువంటి అనుమతి లేకుండానే కాలువలో పైప్‌లు వేసి దాని మీద మట్టి పోసి వెంచర్ వెళ్లేందు కు రాక పోకలకు ఏర్పాటు చేసుకున్నారు. కాలువ ప్రక్కన గల సాగర్ కాలువ కట్ట ను సైతం చదును చేసి ఉండటం గమనర్హం.కాలువ లో పైప్ లు వేసి దాని పై మట్టి పోశారు. కొద్ది పాటి వర్షం కురిసిన ఆ వానకు మట్టి జారీ కాలువ లోపడి మేరక తెలి మేరక ఏర్పడి నీటి ప్రవాహం కూడా తగ్గుతుందని రైతులు అంటున్నారు. తమ పొలాలు వద్ద ఏర్పాటు చేసుకోవాలన్నా పలు అనుమతులు తీసుకోవాలి ఇవేమి రియల్ ఎస్టేట్ వ్యాపారులు కు వర్తుంచావు అని రైతులు అంటున్నారు. సాగర్ కాలువ పై అధికారులు పర్యవేక్షణ కొరవడిందని రైతులు అంటున్నారు. దీని పై ఎం. ఎస్. పి ఎ. ఈ భరత్ ను వివరణ కొరగా కాలువ పై కల్వర్ట్ లు ఏర్పాటు చేయటం చట్ట విరుద్ధమని, ఈ విషయం తమ దృష్టి కి రాలేదని పరిశీలించి తొలగిస్తామని ఎ. ఈ తెలిపారు.

## ఒంగోలు ఆర్డీవోగా కె.లక్ష్మీ ప్రసన్న బాధ్యతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఆర్డిఓగా కె. లక్ష్మీ ప్రసన్న శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.వో ఆర్.శ్రీలతలను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. అనంతరం పలు విషయాలపై మాట్లాడుకున్నారు.

# ఏపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నూకసాని బాలాజీ బాధ్యతలు

### - శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, శాసన సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా డా. నూకసాని బాలాజీ పదవీ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ ఆటోనగర్ నందుగల ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో వేద పండితుల ఆశీర్వచనాలతో ఉదయం 10 గంటల 50 నిమిషాలకు పండుగ వాతావరణం మధ్య బాధ్యతలు చేపట్టారు. విద్యాధికుడు, సౌమ్యుడిగా పేరున్న డాక్టర్ నూకసాని బాలాజీ ప్రకాశం జిల్లా అధికార తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కావడం, జిల్లాలో అత్యంత ప్రజాదరణ కలిగి వుండి ఆయనకున్న కలుపుగోలుతనం, స్నేహశీలత వల్ల రాష్ట్రం నలుమూలల నుండి అసంఖ్యాకంగా ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు విచ్చేయడంతో డాక్టర్ నూకసాని బాలాజీ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఆద్యంతం పండుగ వాతావరణం మధ్య అత్యంత కోలాహలంగా జరిగింది. అనంతరం మీడియా సమావేశం లో అయన మాట్లాడుతూ తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన పిదప ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఐఏఎస్ చైర్మన్ కు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌శాఖమంత్రి అనగాని సత్య ప్రసాద్, రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర, గనులు, భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర,



రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ బాల వీరాంజనేయ స్వామి, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, గద్దె రామ్మోహన్ రావు, విజయవాడ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే, యార్లగడ్డ వెంకట్రావు, గన్నవరం నియోజవర్గం ఎమ్మెల్యే, తేనేటి కృష్ణ ప్రసాద్, బాపట్ల ఎంపీ, బుర్ల ఆంజనేయులు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే, ఎరపతినేని శ్రీనివాసరావు, గురజాల ఎమ్మెల్యే, వేగేసిన నరేంద్రవర్మ, బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే,దామచర్ల జనార్ధన్, ఒంగోలు ఎమ్మెల్యే, ముత్తుమల అశోక్ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే, ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే, బిఎన్. విజయ్‌కుమార్, సంతనూతలపాడు ఎమ్మెల్యే, ఏలూరు సాంబశివరావు, పర్చూర్ ఎమ్మెల్యే, ఇంటూరి నాగేశ్వరావు, కందుకూరు ఎమ్మెల్యే, మద్దులూరు మాల కొండయ్య చీరాల ఎమ్మెల్యే, పర్చూర్ అశోక్‌బాబు, ఎమ్మెల్సీ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ, దువ్వాడ రామారావు, ఎమ్మెల్సీ, బీద రవిచంద్ర తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంతిని రామరాజు, మాజీ ఎమ్మెల్సీ, జంగా కృష్ణమూర్తి, గొట్టిపాటి లక్ష్మీ దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్, గూడూరు ఎలక్షన్ బాబు ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు, గోరంట్ల రవికుమార్, రాష్ట్ర యాదవ సంఘం సాధికార సమితి అధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర బీసీ సంక్షేమ అధ్యక్షులు కేశవరావు, మద్దెల గురుమూర్తి, రాష్ట్ర బీసీ నాయకులు, తాడి బోయిన చంద్రశేఖర్ యాదవ్ రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి, ఏపీఐఐసీ చైర్మన్ మంత్రి రామరాజు, గుణపాఠి దీపక్ రెడ్డి - సీడాప్ ఛైర్మన్, సుజాత - ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల రక్షణ చట్టం చైర్మన్ తెలుగు మహిళ, ప్రకాశం గుంటూరు కృష్ణాజిల్లాల నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల సవరణపై హక్కు పార్లమెంటుదే

## రివ్యూ పిటిషన్ల కొట్టివేతపై దళిత నేత నీలం తీవ్ర ఆగ్రహం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ, ఎస్టీ సబ్ కోటా తీర్పుపై దాఖలైన రివ్యూ పిటిషన్లను తిరస్కరించటం సుప్రీంకోర్టు మణువాదానికి నిదర్శనమని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఒంగోలులోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సాధారణంగా న్యాయదేవత కళ్ళకు గంతలు కడతారని, సుప్రీంకోర్టు ధర్మాసనం తన చెవులకు గంతలు కట్టుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయాన్ని ప్రభావితం చేసే జాతి, లింగం, సంపద, అధికారం వంటి అంశాలను న్యాయ దేవత చూడకుండా, ఆమె నిష్పక్షపాతంగా ఉండేలా, వ్యత్యాసాలను గుర్తించకుండా గుడ్డిగా ఉంటుందని ప్రజలకు చెప్పేందుకు న్యాయ దేవత కళ్ళకు గంతలు కడతారని నాగేంద్ర తెలిపారు. అయితే ఎస్సీ కులస్తులు సబ్ కోటా తీర్పుపై దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లను వినేందుకు ధర్మాసనం నిరాకరించడం అన్యాయమన్నారు. ఉరిశిక్ష పడ్డ ఖైదీల ఆఖరి కోరిక వింటున్నారని, కానీ సబ్ కోటా తీర్పుపై ఎస్సీల వాదన మాత్రం వినలేదన్నారు. సుప్రీం కోర్ట్ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రాథమిక హక్కులను కాలరాసేలా ఉందన్నారు. ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 గా ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ, రివ్యూ పిటిషన్ దాఖలు చేయడాన్ని సుప్రీంకోర్టు అనుమతించి ఉంటే, కోర్టుల పట్ల సామాన్య ప్రజలకు నమ్మకం, గౌరవం పెరిగి ఉండేదన్నారు. సబ్ కోటాపై రాష్ట్రాలకు హక్కు లేదని తీర్పు చెప్పిన జస్టిస్ బేలా త్రివేది కూడా రివ్యూ పిటిషన్ను



తిరస్కరించటం ఆశ్చర్యం కలిగించిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో దళితులు నిరాశ పడవద్దని, ఆందోళన చెందవద్దని, పార్లమెంటరీ వ్యవస్థను ప్రశ్నిద్దామన్నారం. అధికారం అవకాశం జ్ఞానం ఏ ఒక్కరి సొంతం కాదన్నారు. దళితులు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న దళిత వ్యతిరేక విధానాలను గమనిస్తున్నారన్నారు. తిరుపతి లడ్డు కల్తీ ఘటనపై ఆఘమేఘాల మీద సీబీఐ డైరెక్టర్ ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించిన సుప్రీం కోర్టు కారంచేడు, చుండూరు లాంటి దళిత నరమేధాలపై ఏనాడు సీబీఐ విచారణకు ఆదేశించలేదన్నారు.

# ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామికి ఘన సత్కారం



పొదిలి, మేజర్‌న్యూస్ : కొమరోలు మండలంలో ని అల్లినగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తు న్న దాసరి గురుస్వామిని అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక మరియు వివిధ సంఘాల ఆధ్వర్యంలో పొదిలి పట్టణం జెవివి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెవివి రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యాచారి మాట్లాడుతూ దాసరి గురుస్వామి సేవలు అనిర్వచనీయమని ఎక్కడ పనిచేసిన తన ప్రత్యేకతను చాటుకొని గురుస్వామి సర్వీస్ లో మూడుసార్లు ప్రభుత్వం నుండి ఉత్తమ అవార్డులు అందుకోవడం అభినందనీయమని అన్నారు.జిల్లా కార్యదర్శి బి దేవా ప్రసాదు హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్ లు మాట్లాడుతూ గురు స్వామి ఉపాధ్యాయ రంగంలోనే కాకుండా అనేక సామాజిక రంగాలలో కూడా ఎన్నో సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు మన్ననలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు జి ఐజక్ బాబు, పివి కొండయ్య బాల నరసయ్య,ఆంజనేయచౌదరి, గోనె శ్రీనివాసులు,ఎం వి శ్రీనివాసులు మూస జాని,విక్రమార్క్ మోహన్ రావు, హరిబాబు, బాజీ,చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, మానవతా సేవా సంస్థ ప్రకాశం జిల్లా కన్వీనర్ కె ఎలమందరెడ్డి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: సీఐ



పొదిలి, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సిఐటి వెంకటేశ్వర్లు అన్నారు. పెద్దబస్టాండు కూడలిలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా శనివారం వాహనదారులకు సూచన చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి రూ.2వేలు పెనాల్టీ విధించడం జరుగుతుందని చెప్పారు. స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో వన్ వే ట్రాఫిక్‌లో నిబంధనలను అతిక్రమించి ప్రయాణిస్తున్న వాహనాలపై అపరాధ రుసుము విధించారు. మరో మారు వాహనదారులు తప్పిదం చేస్తే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లలితాశ్రమంలో త్రిశక్తుల వైభవంపై పొన్నూరు ప్రసంగం



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేవీ శరన్నవరాత్రులలో త్రిశక్తుల ఆరాధన జ్ఞాన వైరాగాలను కలిగిస్తుందని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. కేశవస్వామిపేటలో లలితాశ్రమంలో జరుగుతున్న దేవీశరన్నవ రాత్రి మహెూత్సవాల్లో ఆయన త్రిశక్తుల వైభవంపై ప్రసంగించారు. మహాసరస్వతి వాక్కుని, మహాలక్ష్మి ఐశ్వర్యాన్ని, మహాదుర్గ శక్తిని ప్రసాదిస్తుందన్నారు. ఉపసన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులుని లలితాశ్రమం మాతాజీ విణనంద సరస్వతి అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో స్వయంపాకుల కోటేశ్వరశర్మ, అగస్త్యరాజు శివయ్య, నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ, ఒ.ప్రసాద్, గుర్రం కష్ణ, చిలకపాటి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# మక్కెన థామస్ 72 సారి రక్తదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ మరో సారి రక్తదానం చేశారు. దీంతో 72వ సారికి చేరుకుంది. శనివారం కిమ్స్ వైద్యశాలలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఉలవపాడుకు చెందిన ఆర్టీసి ఉద్యోగికి గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరం కావాలని వైద్యులు సూచించారు. దీంతో ఉద్యోగి బంధువులు స్నేహితుల సహాయంతో మక్కెన థామస్‌కు ఈ విషయాన్ని తెలియజేశారు. హుటాహుటీన వైద్యశాలకు చేరుకున్న థామస్ వెంటనే రక్తం ఇచ్చారు. దీంతో తదుపరి వైద్య సేవలు కొనసాగాయి. సమయానికి వచ్చి రక్తం ఇచ్చినందుకు థామస్‌కు వారి బంధువులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ నటరాజ్‌కుమార్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి వుండాలి అని న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ నటరాజ్ కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం మోటుమల గ్రామంలో ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత అడిషనల్ ఎస్పీ సుంకర సాయి బాబా అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో కొత్తపట్నం ఎస్సై సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సీ నెంబర్ మహేష్, కొత్త బట్టలు ఎస్సై సుధాకర్ మోటు మాల గ్రామ సర్పంచ్ కోడూరి గోపి కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# సిపిఎం ఉలవపాడు కార్మికశాఖా కార్యదర్శిగా గౌస్‌బాషా ఏకగ్రీవం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు కార్మిక శాఖా కార్యదర్శిగా ఎస్.డి గౌస్ బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జివిబి కుమార్ శనివారం తెలిపారు. సిపిఎం కార్మికశాఖా మహాసభ ఇందిరావతి అధ్యక్షతన జరిగింది. మహాసభకు పరిశీలకులుగా మండల పార్టీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు తాము ఎన్నికల్లో ఇచ్చినహామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15 తర్వాత ప్రచార ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఉలవపాడులో అర్హత కలిగిన అంగన్వాడి, ఆటో, పంచాయతీ కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి శ్రామిక నగర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, వీటిని అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. కార్మికులు ప్రజలపై పడుతున్న భారాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. సిపిఎం నాయకులు ఎస్.డి.జహీర్, ఎస్.కె సుల్తాన్, కొమరగిరి శేషమ్మ, ఆటో అంగన్వాడీకార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలి

## - డ్వామా ఏపిడి వెంకటస్వామి -



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చిన్న చిన్న కారు రైతులు సద్వినియోగపరుచుకోవాలని డ్వామా ఏపిడి పి.వెంకటస్వామి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో గోకులం సెడ్లు మంజూరైన లబ్ధిదారులకు అవగాహన సదస్సు జరిగింది. అనంతరం ఏపిడి వెంకటస్వామి గోకులం షెడ్‌లకు సంబంధించి రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ వివరాలను రైతులకు వివరించారు. అదే విధంగా షెడ్లు కొలతల ప్రకారం నిర్మించుకోవాలని రైతులకు తెలియజేశారు. చిన్న సన్న కారు పేద రైతులకు ఈ పథకం చాలా ఉపయోగంగా ఉంటుందని మంజూరైన రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి తెలియజేశారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని పనులు కొలత ప్రకారం మార్కింగ్ ఇచ్చి రోజువారి కూలి రూ.300 వచ్చే విధంగా పని చేయించాలని సిబ్బందికి సూచించారు. ఉపాధి పథకం ద్వారా గ్రామాలలో డొంకరోడ్లు, పార్కులు నిర్మించుకోవచ్చు అన్నారు. ఫారం పాండ్‌లను, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండే విధంగా వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను వెంటనే చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కె.వాసంతి లబ్ధిదారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి అవతారంలో వల్లూరమ్మ తల్లి



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ తల్లి దేవస్థానంలో శనివారం దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మూడవరోజు శ్రీ వల్లూరమ్మ తల్లి అన్నపూర్ణ దేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ వల్లూరమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు, కుంకుమార్చనలు తోపాటు పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగింది. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనిశ్రీ వల్లూరమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని అమ్మ వారి కృపకు పాత్రులైనట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి బి.రమేష్ బాబు తెలిపారు.

## పల్లె నిద్ర నిర్వహించిన బాపట్ల జిల్లా పోలీస్



బాపట్ల మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రారంభించిన పల్లె నిద్ర కార్యక్రమాన్ని ప్రతివారం జిల్లా పోలీస్ అధికారులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో బస చేశారు. ఆ గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి వివరించారు. హెల్మెట్ యొక్క ఆవశ్యకత, రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. స్థానికంగా కొత్త వ్యక్తులు సంచరిస్తున్న, నివాసం ఉంటున్న, అసాంఘిక కార్యకలాపాలు గురించిన సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) 112, 100 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ప్రజలకు తెలిపారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



సంతనూతలపాడు, మేజర్న్యూస్: మండలంలోని బి.మాసవరంలో శనివారం ఆచార్య ఎన్జీరంగా సర్వీస్ ఫౌండేషన్, ఒంగోలు వారి సౌజన్యంతో ప్రకాశం జిల్లా పశుసంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి శాఖ సంయుక్త నిర్వహణలో ఈ పశు వైద్యం శిబిరం నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరాన్ని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బేబీ రాణి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 47 పశువులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు వైద్య సేవలు నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఒంగోలు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ పశు వైద్య శిబిరాలు కావాలన్నా ఆచార్య ఎంజి రంగా సర్వీస్ ఫౌండేషన్ వారు రైతులకు అందుబాటులో వివిధ సేవలు చేయుటకు మా సహకారం ఎప్పుడూ ఉంటదని అధ్యక్షులు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు గుణాభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ చంద్రశేఖర రావు, డాక్టర్ ఎం.నాగభూషణం, డాక్టర్ కె.సుధీర్ బాబు, డాక్టర్ టి.లావణ్య కుమారి డాక్టర్ బి.ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొని వైద్య సేవలు అందించారు.

## ఎయిడ్స్ నిర్మూలనపై మహిళలు అవగాహన కలిగి వుండాలి: బి.వి.సాగర్




మార్టూరు, మేజర్న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనకు మహిళలు అవగాహన కలిగి ఉండాలని హెల్ప్ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ అన్నారు. శనివారం 'మీకు తెలుసా' హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనలో భాగంగా బాపట్ల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మార్టూరులోని యార్లగడ్డ టొబాకో గ్రేడింగ్ కేంద్రంలోనే మహిళలకు హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత విడనాడాలని అన్నారు. అంతేగాక జాతీయ టోల్ ఫ్రీ 1097 హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు సమాజం ఎదుర్కొంటున్న వివక్షత వల్ల బాధితులు తమ మనో ధైర్యాన్ని కోల్పోయి భయాం దోళనకు గురై ఆవేశం అవమానాలు భరించలేక ఆవేశం లో ఆత్మహత్యలు చేసుకొనే ప్రమాదం ఉందని, ఎట్టి పరిస్థితుల్లో ఎయిడ్స్ బాధితులు పట్ల వివక్షత చూపిం చకూడదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్టూరు ఓఆర్డబ్ల్యు కే.దుర్గా, పిఈలు రూతు, సల్మా పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణాదేవిగా వాసవి అమ్మవారు



భట్టిప్రోలు, మేజర్న్యూస్: దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మూడవ రోజైన శనివారం శ్రీ వాసవి మాత అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు సాక్షాత్కరించింది. అమ్మవారికి పూజలను తూను గుంట్ల చిత్తరంజన్ వెంకట సుబ్బారావు గుప్తా-ఝాన్సీ రాణి, తూనుగుంట్ల వెంకట సుబ్బా రావు-సునీత,తూనుగుంట్ల వంశీకృష్ణ- గౌత మి,తూనుగుంట్ల మల్లికార్జునరావు-వెంకట సుజాత, యెండూరు కృష్ణయ్య- సూర్యప్ర భ,మాటూరు రామకృష్ణ ఉమాశంకర్-గృహలక్ష్మి,కూర్మాల మురళీకృష్ణ-హరిణి కుమారి,తూనుగుంట్ల ఈశ్వరుడు- సుధారాణి,పేర్లి వెంకట రంగారావు-వెంకట శ్రీదేవి దంపతులు,మరియు తూనగుంట్ల బాలత్రిపుర సుందరిలు పూజలు నిర్వహిం చారు. దేవస్థాన ప్రధాన అర్చకులు వల్లూరి చరణ్ సాయి శర్మ భక్తులచే పూజలు జరిపించారు. అమ్మవారికి అలంకారాల ను బూర్లె ఉమామహేశ్వరరావు, చీమకుర్తి కాశీ విశ్వనా థం, పేర్లి నరసింహారావు తూ నుగుంట్ల బాలా త్రిపుర సుం దరి, మాటూరు రామనాగమురళీకృష్ణ, బూర్లే వెంకట జనార్ధనరావులు అమ్మవారికి అలంకారాలు చేయించారు. మద్దుల నారాయణ- రాజ్యల క్ష్మి,మాజేటి వెంకటేశ్వరరావు- ప్రభావతి, చంద లూరి రామకోటేశ్వరరావు-శేష పద్మావతి దంపతు లతో పాటు మరో11మంది ప్రసాద ద్రవ్యా లను అందించారు.లక్కీ డీప్‌ను భట్టిప్రోలు-అద్దేపల్లి శ్రీవాసవి ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు స్పాన్సర్ చేశారు.రాత్రి 7 గంటలకు తిరుమల-తిరుపతి దేవస్థానములు,దాససాహిత్య ప్రాజెక్ట్-బాలగోపాల భజన మండలి సౌజన్యంతో భట్టిప్రోలు మాతా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వారి ఆధ్వర్యంలో,ఆర్గనైజర్ బూర్లె అరుణ్ కుమారి,కొత్త నాగ వెంకట రవితేజల నేతృత్వంలో బాలబాలికలచే కోలాట ప్రదర్శన నిర్వహించారు. దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూ నుగుంట్ల సాయి బాబా,గౌరవ అధ్యక్షులు మానేపల్లి చిన బుచ్చ య్య, కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర, కోశాధికారి మాజేటి వెంక టేశ్వరరావు,కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# ప్రభుత్వ పథకాలు అవకాశాన్ని సద్వినియోగం చేయండి



కొమరోలు, మేజర్న్యూస్: ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని షెడ్ల నిర్మాణాన్ని సరైన రీతిగా చేపట్టాలని ఇంచార్జ్ ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సమావేశంలో తెలియజేశారు. ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఏపీవో మహాలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సుమారు 25 బర్రెల, గొర్రెల షెడ్లకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని అయితే ఈ షెడ్లకు సంబంధించి ఒక్కొక్క షెడ్డు కు రెండు లక్షల ముప్పై వేల రూపాయలు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని, వీటిలో బర్రెల షెడ్లకు 90 శాతం ప్రభుత్వం 10శాతం లబ్ధిదారుని వాటగా ఏర్పాటు చేయడం జరిగిందని, అదే గొర్రెలు షెడ్లకు అయితే 70శాతం ప్రభుత్వం 30శాతం లబ్ధిదారుని వాటాగా నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు. షెడ్ల నిర్మాణం చేపట్టిన తర్వాత నిధులు ఏ విధంగా వస్తాయి, షెడ్ల నిర్మాణం ఏ విధంగా చేపట్టాలి తెలియజేస్తూ రైతులకు అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది. అనంతరం సాంకేతిక సహాయకులు వీడియో క్లిప్పింగుల ద్వారా రైతులకు నిర్మాణం ఏ విధంగా చేయాలో తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతిఒక్కరికీ ఉపాధి కల్పించాలని జాతీయ ఉపాధిహామీ పథకం కింద గ్రామాల్లో పనులు చేపడుతున్నట్లు గ్రామస్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని షేక్ బుజ్జి(సర్పంచ్), పలువురు అన్నారు. శనివారం మండలంలోని కోవిలంపాడు పంచాయతీలో 2025-26 సంవత్సరానికి ఉపాధిపనుల ప్రణాళికపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టవలసిన పనుల గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ఉపాధి పనుల్లో సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడకుండా చూడాలని అదేవిధంగా అర్హతవున్న ప్రతిఒక్కరికీ జాబ్ కార్డులు ఇచ్చి పనికి అవకాశం కల్పించాలని ఉపాధి సిబ్బందికి సూచించారు. ఈ గ్రామసభలో షేక్ బుజ్జి, ఎపిఓ వాక్యవతి, ఉపాధి ఫీల్డుఅసిస్టెంట్ షేక్ ఖలీల్, నాయకులు నన్నసాని యయ్యాద్రి,గోను చంద్రశేఖరరెడ్డి, రుసుం ఖాజావలి, షేక్ నాగూర్, డి.నారాయణస్వామి, ఉపాధి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కారంచేడు మృతులకు మాణిక్యరావు నివాళి



చీరాల, మేజర్న్యూస్: మండల పరిధిలోని చీరాల విజయనగర్ కాలనీలో గురువారం లీడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. లీడ్ క్యాప్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే కారంచేడు బాధిత కుటుంబ బిడ్డగా మృతవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాణిక్యాలరావు మాట్లాడుతూ దళితులకు టిడిపి ప్రభుత్వంలో పెద్దపీట వేశారన్నారు.దీనికి నిదర్శనం నాలాంటి వ్యక్తికి దక్కిన గౌరవం అని అన్నారు. గతంలో లీడ్ క్యాప్ ద్వారా చంద్రబాబు నాయుడు పరిశ్రమలను నిర్మించేందుకు కేటాయించిన అనేక భూములను జగన్ మోహన్ రెడ్డి అన్యా క్రాంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉసురుపాటి సురేష్, డొక్కాపెద్ద కొండయ్య, పాల్గొన్నారు.

# అద్దేపల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



భట్టిప్రోలు, మేజర్న్యూస్: భట్టిప్రోలు మండలంలోని అద్దే పల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖ ల ఆధ్వర్యంలో శనివారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.వ్యవసాయాన్ని లాభసాధిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం చేపట్టి రైతులకు పంటను గూర్చి సరైన అవగాహన తెలియజేయడమైనది. రైతులు ఫార్మేషన్ స్కీం క్రింద తైవాన్స్ స్ప్రేయర్లు,ఆయిల్ ఇంజన్లు, ట్రాక్టర్ సంబంధిత పరికరాలు సబ్సిడీ ద్వారా అందించాలని రైతులు కోరారు. ఏవో మీరయ్య మాట్లాడుతూ సరైన మోతా దులో ఎరువులు, పురుగుమందులు వాడాలన్నారు.పొలాల క్షేత్ర ప్రదర్శన అనంతరం,అద్దేపల్లి రైతు సేవా కేంద్రంలో రైతులతో అవగాహన సదస్సు నిర్వహించి రైతులకు సల హాలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయాధికారి జి మీరయ్య, జడ్పి టిసి తిరువీధులు ఉదయ భాస్కరి, మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు, విఏఏ ఎస్ రజిని,ఎంపీఈఓ ఆర్ నరేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణా దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



నగరం, మేజర్న్యూస్: దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మండల కేంద్రమైన నగరం శివారు ఇంకొల్లువారిపాలెం కమ్యూనటీ హాలు వద్ద ఏర్పాటు చేసిన దుర్గా దేవి అమ్మవారు శనివారం అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామానికి చెందిన మత్తి మల్లేశ్వర రావు-వకుళాదేవి, మత్తి వెంకటేశ్వర రావు-వెంకటలక్ష్మి దంపతులు పాల్గొన్న ఈ పూజా కార్యక్రమాన్ని రమేష్ నిర్వహించారు. మరదాప గోపాలకృష్ణయ్య, కోటేశ్వరరావుల సంకీర్తనా గానం చేశారు.

## అన్నపూర్ణాదేవిగా రాచూరి పెద్దమ్మతల్లి



సి.ఎస్.పురం, మేజర్న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం వి.ఆర్.నగర్ నందు వెలసిన శ్రీరాచూరిపెద్దమ్మతల్లి దేవస్థానంలో దసరా ఉత్సవాల సం దర్భంగా మూడవ రోజు శనివారం అమ్మవారిని కాశీఅన్నపూర్ణాదేవిగా అలంకరణ చేసి దేవస్థానం అర్చకులు గురుచెన్నకేశవ ఆచారి అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం హెూమపూజలు నిర్వహించి మహానైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉభయదాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలి



భట్టిప్రోలు,మేజర్న్యూస్: ఈ-పంట నమోదు చేయించిన ప్రతి రైతు ఈ-కేవైసీ చేయించు కోవాలని బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై రామకృష్ణ తెలిపారు.భట్టిప్రోలు మండలం పల్లికోన గ్రామంలో ని రైతు సేవ కేంద్రం నందు ఈ పంట నమోదు ప్రక్రియలో భాగంగా సూపర్ చెక్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు భట్టిప్రోలు వ్యవసాయ శాఖ అధికారి జి.మీరయ్య అధ్యక్ష వహించారు.తొలుత పొలాల క్షేత్ర ప్రదర్శన నిర్వహించి,ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఏడీఏ ఆర్ విజయ్ బాబు,పల్లికోన గ్రామ మాజీ సర్పంచ్‌లు రాయన ప్రసాద రావు మండవ రామకోటేశ్వరరావు,గ్రామ టిడిపి నాయకులు రైతులు గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ సర్వే యర్,వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయనీ అవతారంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు మూడవ రోజు సందర్భంగా శనివారం శ్రీ కాత్యాయనీ అవతారంలో శ్రీ వాసవి మాతను అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా సాయంత్రం 7:30లకు వీరుపక్ష యువజన సంఘం వారిచే శ్రీ రామ గానామృతం అభినవ లవకుశులు 'కంభంపాటి సోదరులు' కృష్ణాదిత్య, కృష్ణ శశాంక్. ఈ కార్యక్రమంలో పాలకవర్గమైన శ్రీ కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘము గౌరవాధ్యక్షులు పల్లపోలు మురళీ కృష్ణమూర్తి అధ్యక్షులు పత్తి ముత్తు కుమరన్, ఉపాధ్యక్షులు పొన్నూరు రమేష్ కుమార్ కోడూరు రామలింగేశ్వర రావు, కార్యదర్శి శిరాం గోవర్ధన్ రావు, సహ కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి ఆకుల ప్రసాద్ రావు, వాసవి మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు ఇంద్రావతి, కోడూరి భారతి, అధ్యక్షురాలు చుండూరు గాయత్రి, ఉపాధ్యక్షురాలు పొన్నూరు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల జాలర్ల సహకార సంఘం ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి, టంగుటూరు మత్స్యశాఖ అభివృద్ధి అధికారి రవికుమార్ తెలిపారు. మండలంలో 166 మంది సభ్యులుగా ఉన్నట్లుగా ఆయన వివరించారు. శనివారం పుల్లలచెరువు మండల పరిషత్ సమావేశపు హాలులో జరిగిన ఎన్నికలలో సొసైటీ అధ్యక్షులుగా గంగవరం గ్రామానికి చెందిన రెబ్బలపల్లి చిన్న వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మూరం కోటయ్య, పాలకవర్గ సభ్యులుగా మరో ఏడు మందిని ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల్లో సహకార సంఘం సభ్యులు, టిడిపి నాయకులు బీవీ సుబ్బారెడ్డి, మత్స్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మినీ గోకులం షెడ్లకు జియో ట్యాగింగ్ తప్పనిసరి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మినీ గోకులం షెడ్లకు జియో టాకింగ్ తప్పనిసరిగా ఉండాలని ఎం.పీ.డీ.వో వి.జ్యోతి అన్నారు. మండలంలోని మినీ గోకులం షెడ్లకు 26 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారితో శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 90 శాతం ఉపాధి హామీ నిధులతో మిగిలిన 10శాతం నిధులు లబ్ధిదారుల భాగస్వామ్యంతో మినీ షెడ్లు నిర్మించుకోవాలన్నారు. నిర్మించే షెడ్లు నిర్మాణ ప్రారంభ దశలోనే జియో టాకింగ్ చేస్తారని ఇటువంటి అవకతవకలకు పాల్పడకుండా త్వరితగతిన నిర్మించుకుంటే బిల్లులు త్వరగా మంజూరు చేస్తామని అన్నారు. ఉపాధి హామీ ఎ.పి.ఓ ధనుంజయ వర్మ మాట్లాడుతూ మొత్తం 26 లబ్ధిదారులలో 24 మంది గేదెల షెడ్లకు ఇద్దరు గొర్రెల షెడ్లకు ఎంపిక అయ్యారని, నిబంధనలకు అనుగుణం గా షెడ్లు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్ని కల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎస్సై అజయ్ బాబుకు సత్కారం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన వేజెండ్ల అజయ్ బాబును శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# అధికారులు లేనప్పుడు సమావేశాలు ఎందుకు..? టీ, బిస్కెట్ల కోసమా..?



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం జరిగేటప్పుడు అధికారులను లేనప్పుడు మా సమస్య మా బాధను ఎవరివి చెప్పుకోవాలంటూ అటూ ఉన్నప్పుడు సమావేశాలు ఎందుకు అంటూ మమ్మల్ని ఎందుకు పిలుస్తున్నారని పైడిపాడు గ్రామ సర్పంచ్ నాగినేని భాస్కర్ చౌదరి మండల స్థాయి అధికారులను ప్రశ్నించారు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. తొలుత ఈ మూడు నెలలకు సంబంధించి మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ ఉండగా గత మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలు పరిష్కారం ఇంకా కాలేదు ఈసారి అధికారులైన అడగడానికి వస్తే ఆయా శాఖ అధికారులు మేము రావడం దేనికి మా సమస్యలు పరిష్కారం కావడం లేదు మండల స్థాయి అధికారుల ముందు పైడిపాడు గ్రామ సర్పంచ్ నాగినేని భాస్కర్ చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సర్వసభ్య సమావేశంలో ప్రధాన సమస్య రెవిన్యూ సమస్య ప్రస్తుతం రైతులు వ్యవసాయ పనులపై ముగ్గు చూపే క్రమంలో రైతులు తమ పంట పొలాలను బ్యాంకులో కాపు లోన్ తీసుకోవాలన్న రెవెన్యూ ముడిపడి ఉంది కనీసం కార్యాలయం వెళితే అక్కడ ఎవరు ఉండరు సరేలే మండల సర్వసభ్య సమావేశం వస్తారేమో తమ సమస్యను చెప్పుకుందాం అనుకుంటే ఇక్కడ కూడా డుమ్మా ఇలా ఉంది రెవిన్యూ పనితీరు అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా పోతుంటే ఒక్కొక్క శాఖలో ఒక్కొక్క సమస్య తిష్టపడి ఉంది అయితే పంచాయతీ సర్పంచ్‌గా ఉన్నప్పటికీ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసినప్పటికీ చేసిన పనుల బిల్లులు పట్టే విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ముందే పెట్టుబడి పెట్టి పని అయిన తర్వాత కూడా ఆ బిల్లు రాకపోతే అడున్నప్పుడు ఆ పని ఎందుకు చేయాలి అని అనిపిస్తుంది పంచాయతీకి సంబంధించి బిల్లులు ఈ ఓ ఆర్ డి చేయాల్సి ఉంది ప్రభుత్వాలు మారిన అధికారులలో పనితీరు మారడం లేదు అందుకు నిదర్శనం ఈ ఎంపీడీవో కార్యాలయంలో ఆర్ధి పనితీరు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు మేము చేసిన బిల్లులు మాత్రం మంజూరు చేయకపోతే ఊరుకునే పరిస్థితి ఉండదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు ఎంపీడీవో రమణ మూర్తి మాట్లాడుతూ తాను ఈ మండలం కొత్తగా రావడం జరిగిందని కొండేపి నుంచి ఇక్కడికి రావడం జరిగింది అన్నారు. నెక్స్ట్ సమావేశం కు ప్రతి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా వచ్చే విధంగా కృషి చేస్తామని అప్పటికి కూడా ఆ అధికారులు రాకపోతే వారి పనితీరుపై జిల్లా అధికారులకు సమాచారం అందిస్తామని ఎంపీడీవో ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు..

## అక్రమ ఇసుక తవ్వకాలను పరిశీలించిన జిల్లా మైనింగ్ అధికారులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పందిళ్లపల్లి, రామన్నపేట, వేటపాలెం పంచాయితీల పరిధిలో విజయవాడ-చెన్నై రైల్వే లైన్ హద్దులు, మార్జిన్స్‌లలో అడ్డగోలుగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్న విషయమై ప్రజా సమస్యల పరిష్కార విషయమై శనివారం ఉదయం జిల్లా మైనింగ్ అధి కారులు, స్థానిక రెవెన్యూ అధికారులు సంయుక్తంగా అక్రమ తవ్వకాలను పరిశీలించి, తవ్వకాలు జరిగిన పరిమాణాలను అంచనాల కొరకు పారామీటర్ పాయింట్స్‌ని నమోదు చేశా రు. మైనింగ్ రెవెన్యూ అధికారులు పరిశీలించిన వాటిలో పందిళ్ళపల్లి రెవిన్యూ సర్వే నంబర్ 25 లెప్రసీ కాలనీకి దక్షిణం వైపు అక్రమ తవ్వకాలు జరిగిన ప్రాంతాలను పరిశీలి ంచారు. పందిళ్ళపల్లి గ్రామ సర్వేనెంబర్ 239/9, 243/5ల లో రైల్వే లైన్ మార్జిన్స్, అసైన్డ్ భూముల్లో తవ్వకాలు జరిగిన ప్రాంతాలను పరిశీలించి అంచనా వేశారు. వేటపాలెం రెవి న్యూ గ్రామ సర్వే నెంబరు 257/2 నందు సుమారు ఒకటి న్నర ఎకరం భూమిలో జరిగిన అక్రమ తవ్వకాలను పరి శీలించి అంచనాలు వేశారు. వేటపాలెం స్ట్రైట్ కట్ మీద రై ల్వే బ్రిడ్జి అప్రోచ్మెంట్స్‌పై తవ్వకాలను పరిశీలించారు. పట్టా లు రద్దుకు సిఫార్సు చేస్తాం మైనింగ్ అధికారులు అక్రమ తవ్వకాలకు బాధ్యులైన పట్టాదారులను గుర్తించి పట్టాలు రద్దు చేయడానికి రెవెన్యూ శాఖకు సిఫారసు చేయడంతో పాటు అంచనాలను వేసి పెనాల్టీలను విధిస్తామని వాల్టా, అసైన్డ్ చట్టాలను పొల్లంగించినందుకు కేసులు నమోదు చేయాల్సిందిగా సిఫారసు చేస్తామని జిల్లా మైనింగ్ అధికారులు తెలిపారు.

## అనుమతికి మించి పొగాకు పండిస్తే నష్టపోతారు




మద్దిపాడు, మేజర్‌న్యూస్: పరిమితికి మించి పొగాకు పంటను ఎక్కువ పండిస్తే నష్టపోతారని గుంటూరు బోర్డు చైర్మన్ యశ్వంత్ అన్నారు. శనివారం వెల్లంపల్లి పొగాకు బోర్డులో 2023 -24 సంవత్సరానికి పొగాకు వేలం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన రైతుల ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన పొగాకు రైతులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలో ఆఫ్రికా దేశాలు పొగాకును పండించడంలో మనతో పోటీపడుతున్నాయి బ్రెజిల్, ఉగాండా, జాంబియా, జింబాబ్వే లాంటి దేశాలు పొగాకు ఉత్పత్తిలో మన దేశానికి పోటీ ఇవ్వటానికి సమాయత్తమవుతున్నాయని అన్నారు. పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వెల్లంపల్లి రైతులు పండించిన పొగాకు రికార్డు స్థాయిలో 250 రూపాయలు పైన పలికిందని 215 మిలియన్ కేజీల పొగాకు అమ్మడం లాంటి ఈ రెండు విషయాల్లో రికార్డు సాధించామన్నారు. రైతులు వచ్చే ఏడాది పరిమిత మోతాదులో పొగాకును సాగు చేయాలని అంతకుమించి సాగు చేసిన ఎడల ఇబ్బందులకు గురవుతారని చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా పొగా కు రైతుల కళ్ళల్లో ఆనందాలు విరబూచాయని వాటిని నిలు పుకోవాలంటే వచ్చే యాడాది పంట విస్తీర్ణం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ టుబాకో బోర్డ్ మెంబర్ పొద వరప్రసాదరావు, రీజనల్ మేనేజర్ కృష్ణ శ్రీ,ఎక్స్టెన్షన్ ఆఫీసర్ దామోదర్,పొగాకు బోర్డు కార్యదర్శి దీవి. వేణుగోపాల్ వేలం కేంద్రం సూపర్నెంట్ కోవి రామకృష్ణ, అబ్బూరి శేషగిరిరావు, నారిపెద్ది వరహాల చౌదరి బోర్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశమునకు పగడాల రంగస్వామి ఇన్చార్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఇన్చార్జి గౌతు సత్యేంద్ర బాబు అలాగే జిల్లా అధ్యక్షులు షేక్ సైదా హాజరు కావడం జరిగినది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గంలో సమావేశం కావడం జరిగినది సమావేశం ముఖ్య అంశం పార్టీ అభివృద్ధి గురించి అలానే మండల కమిటీలు మరియు జిల్లా కమిటీలు పార్టీ పరిస్థితులు పరిశీలించి ఈ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు రంగస్వామి పిసిసి ఆదేశాలు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రంగస్వామి గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ తరుపున పోరాటం చేస్తాం గతంలో కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయాలని లేని పక్షంలో నిరసన కార్యక్రమాలు కావచ్చు ధర్నాలు కావచ్చు దేనికైనా కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందా అని తెలియజేస్తున్నాం తెలుస్తూ మరి కార్యక్రమంలో మునగనూరు సత్యనారా యణ, జానకి రంగనాయకులు, కే.గోపాల్, మండల నాయ కులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు




మద్దిపాడు, మేజర్‌న్యూస్: దసరా ఉత్సవాల సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని మద్దిపాడు ఎస్సై శివరామయ్య హెచ్చరించారు. శనివారం ఉదయం పత్రికా విలేకరులతో సమావేశమైన ఆయన ముందుగా మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో దసరా ఉత్సవాలు సాంప్రదాయక భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అనుమతి లేకుండా ఆర్కెస్ట్రా, డీజే ప్రోగ్రాం పెట్టరాదని అన్నారు. అశ్లీలంగా డాన్స్ ప్రోగ్రాం నిర్వహించిన ఎడల పోలీస్ వారు తీసుకునే చట్టబద్ధమైన చర్యలకు బాధ్యులవుతారని అన్నారు.

## అన్నపూర్ణాదేవి అలంకరణలో శ్రీకామాక్షి అమ్మవారు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దేవీశరన్నవ రాత్రుల సందర్భంగా మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని అతిపురాతన మహిమాన్వితమైన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో మూడవరోజు శనివారం శ్రీకామాక్షి అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు స్వామివార్లకు దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం ఉభయదాతలచే గణేష్, నవగ్రహ హెూమపూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకరణ చేసి పూజలను నిర్వహించి నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉమామహేశ్వ రపురం గ్రామంలో ఆర్యవైశ్యులు దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆ గ్రామంలోని శివాలయంలో ఆర్యవైశ్యులు అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి దేవి శరన్నవరాత్రి పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి కుంకుమార్చన అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి మధ్యాహ్నం, రాత్రి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆ గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు పులిహార, దద్దోజనం గుగ్గిళ్ళను అల్పాహారంగా అందజేశారు. అమ్మవారిని లక్ష్మీదేవి అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.